క్లుప్తంగా

'లయన్స్ క్లబ్' కార్యవర్గం ప్రమాణ స్వీకారం



క్లబ్ నూతన కమిటీ సభ్యులు

పాల్వంచ: లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని సోమవారం పట్టణంలోని శాస్త్రీరోడ్‌లో గల సునీల్ కాంప్లెక్స్‌లో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు క్లబ్ అధ్యక్షుడిగా కేదారేశ్వరరావు, సెక్రటరీగా రేపాక ప్రసాదరావు, ట్రెజరర్‌గా ఎండి.రంజాన్, ఉపాధ్యక్షుడిగా అనుబ్రోలు రాంప్రసాద్, క్లబ్ గ్యాట్ జీఎస్టీ ఇన్‌చార్జ్‌గా పఠాన్ దస్తగిరి, జీఎల్‌టీ ఇంచార్జ్‌గా పాండురంగ చారి, జీఎంటీ ఇన్‌చార్జ్‌గా గోడవర్తి రంగనాథచార్యులు, డైరెక్టర్లుగా డాక్టర్ బి.సుధాకర్‌రావు, వై.సాంబశివరావు, ఎస్‌పి.నాయుడు, దారా నరసింహారావు, డి.కిరణ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం వారిచే ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీపీఎస్ సీఈ కె.చంద్రయ్య పాల్గొని మాట్లాడుతూ సంఘ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. జొన్నలగడ్డ రామకృష్ణ, సుంకర నాగేశ్వరరావు, కెఎస్‌పి.రాజు, చంద్రమౌళి, కొమ్ము నాగరాజు పాల్గొన్నారు.

సీత్లా పండుగ పవిత్రమైంది

ఇల్లెందు: బంజారాలు అత్యంత పవిత్రంగా జరుపుకునే మొదటి పండుగ సీత్లా పండుగ అని, ఈ పండుగను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సీత్లా పండుగను వేర్వేరుగా జరుపుకోకుండా ఈ నెల 9న జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బంజారాలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన కార్మిక సంఘాల నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని సింగరేణి జాతీయ కార్మిక సంఘాల నాయకులు సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశాబ్దకాలంగా నిలిచిపోయిన నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తికి మంత్రి చొరవతో అనుమతులు వచ్చాయని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు గనులను సింగరేణికే దక్కేలా చూడాలని కోరారు. పలు గనులను గతంలో వేలం వేసినా ఎవరూ ముందుకు రానందున సింగరేణికి కేటాయించేలా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక భూగర్భగనులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, రిటైర్డ్ కార్మికుల పింఛన్‌పై పునఃసమీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్, జనక్‌ప్రసాద్, నరసింహారెడ్డి, పులి రాజిరెడ్డి, ఎం.రమాకాంత్, ఎస్.దత్రాత్రేయులు, కేఆర్‌సీ.రెడ్డి, వికాస్‌కుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

జూలూరుపాడు: ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేష్ డిమాండ్ చేశారు. మండలంలోని గుండెపుడి పంచాయతీ పరిధిలోని సోమవారం జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బానోత్ మధు, గడిదేశి కనకరత్నం, ఇల్లంగి సీతారాములు, బానోత్ సురేష్, వల్లమల సంజీవరావు, దానయ్య, బానోత్ లక్ష్మా, సత్యనారాయణ, పాల్గొన్నారు.

నేడు సంతాప సభ

సింగరేణి(కొత్తగూడెం): ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాడిన నాయకుడు ఎల్.విశ్వనాథం సంతాప సభ మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఇఫ్టూ జిల్లా కార్యదర్శి రాసుద్దీన్ తెలిపారు. ఆనందఖనిలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇఫ్టూ జిల్లా కార్యాలయంలో జరిగే సంతాప సభకు పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు. వినయ్, సురేష్, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు సింగరేణి కార్యాలయ ముట్టడి

సింగరేణి(కొత్తగూడెం): కేంద్ర ప్రభుత్వం బొగ్గుబ్లాకులను వేలం వేసి ప్రవేట్ సంస్థలకు అప్పగించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో సోమవారం జరిగిన వామపక్షాలు అనుబంధ ఏఐటీయూసీ, సీఐటీయూ, ఇఫ్టూ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... మోదీ ప్రభుత్వం జాతీ సంపదను ప్రైవేట్ కంపెనీలకు దోచిపెట్టే చర్యలకు పూనుకుందన్నారు. ముట్టడిలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. వంగా వెంకట్, వీరస్వామి, జలమయ్య, గెద్దాడు నగేష్, గట్టయ్య, రాజారావు, భుక్య రమేష్, వైవీ రావు, ప్రశాంత్, అలీ పాల్గొన్నారు.

వైఎస్సార్‌ది సుస్థిర స్థానం

ఘనంగా వైఎస్సార్ జయంతి
- విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలతో నివాళి

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, వారి శ్రేయస్సుకు నిత్యం పాటుపడిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ప్రజల హృదయాల్లో ఆయనది సుస్థిర స్థానమని నాయకులు, వైఎస్సార్ అభిమానులు అన్నారు. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్ జయంతిని సోమవారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలు చోట్ల పండ్లు, పుస్తకాలు, పెన్నుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి ఏపీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


పాల్వంచ: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు


ఇల్లెందులో..


సుజాతనగర్‌లో...


కొత్తగూడెంఅర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు


జూలూరుపాడులో...


టేకులపల్లిలో..

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా


ధర్నా చేస్తున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): వ్యవసాయ కార్మికులకు రోజు కూలీ రూ 600 చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ 12 వేలు చెల్లిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు నాయిని రాజు, నాయకులు గోకినపల్లి ప్రభాకర్, బొర్రా వెంకన్న, నూపా భాస్కర్, మాచర్ల సత్యం. భూనోత్ ధర్మా, నిమ్మల రాంబాబు, పి లక్ష్మణ్, ఎస్ నాశ్వరరావు, వై రామారావు, పూనెం రమేష్, డి సాయి, శాంతయ్య, నీలం భాస్కర్, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన

పాల్వంచ: మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపనలు, భూమి పూజ చేయనున్నారు. ఈ మేరకు పలు బ్రిడ్జిలు శంకుస్థాపన, పలు రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు.

ఉచిత ఫిజియోథెరపి శిబిరం

జూలూరుపాడు: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఫిజియోథెరపి శిబిరాన్ని నిర్వహించారు. దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపిస్ట్ జ్యోతి దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపి చేశారు. హెచ్‌ఎం బి నేతాజీ, సమిళిత విద్యా మండల రిసోర్స్ పర్సన్స్ రేగళ్ల సాంబశివరావు, జక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

టేకులపల్లి: కోయగూడెం ఓపెన్‌కాస్టు ఓబీలో పనిచేస్తున్న కార్మికులకు హై పవర్ కమిటీ సిఫారసు చేసిన వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు దుబాకుల ప్రసాద్ ఎల్‌ఎస్‌ఎన్ యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేటీసీలోని ఎల్‌ఎస్‌ఎన్ కంపెనీ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. లక్ష్మయ్య, శ్రీను , మోహన్ , రత్నాచారి , మాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ కౌన్సెలింగ్‌ను ఉపసంహరించుకోవాలి

ఇల్లెందురూరల్: కేంద్ర ప్రభుత్వం నీట్ కౌన్సెలింగ్ ఏర్పాట్లను ఉపసంహరించుకోవాలని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. మండంలోని కొల్లాపురంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నీట్ పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, నీట్ ఫలితలను రద్దు చేసి మరల నీట్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నాయకులు మోకాళ్ల రమేష్, ధనసరి కుమారి, తుడుం వీరభద్రం, భానుచందర్ పాల్గొన్నారు.

ఏజెన్సీకి 'సీతారామ' ద్వారా సాగునీరివ్వాలి

ఇల్లెందురూరల్: సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో ఏజెన్సీ ప్రాంతాలకు సాగునీరు అందించాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి మోకాళ్ల రమేష్, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి డిమాండ్ చేశారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రచార ఆందోళన గ్రూప్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. రావూరి ఉపేందర్, చీమల లక్ష్మయ్య, మండల రాజయ్య, చీమల సత్యం, కుంజ రాంచందర్, చీమల గోపాల్, భద్రం పాల్గొన్నారు.

టేకులపల్లి: సీతారామ ప్రాజెక్టు నీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లెందు ఏజెన్సీ గ్రామాలకు ఇవ్వకుండా ఇతర జిల్లాలకు పారుదల చేస్తే చూస్తూ ఊరుకోమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణమే పాత డిజైన్‌లోనే ఏజెన్సీ ప్రాంతాలకు నీరు అందేటట్టుగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ,సాలి , చుక్క రుక్మ , లక్ష్మా పాల్గొన్నారు.

ఎస్సైకు నివాళి

టేకులపల్లి: ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్‌కు మండలంలోని మొక్కంపాడుతండాలో సోమవారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా 2021లో బోడు ఎస్సైగా ఆయన పనిచేసినప్పుడు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు.

వైద్యం అందించాలి

ఇల్లెందు: వర్షాకాలం సీజన్ ఆరంభం కావటంతో విషజ్వరాలు ప్రబలుతున్నాయని, తక్షణం గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి వి.అజయ్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు సావిత్రి కోరారు. సోమవారం ఇల్లెందులోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జ్వరాలు సంభవించిన వారికి కీళ్ల కాళ్ల నొప్పులు నడవలేని పరిస్థితి ఏర్పడుతున్నాయన్నారు. ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, ముత్తక్క, కుమారీ, దేవా పాల్గొన్నారు.

వనమహోత్సవం

ఇల్లెందురూరల్: మండలంలోని పలు పంచాయతీల్లో వనమహోత్సవంలో భాగంగా మొక్కలను విరివిగా నాటుతున్నారు. మస్సివాగుతండా పంచాయతీలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం పాయం శ్రీనివాస్, ఉపాధ్యాయుడు బానోత్ శంకర్, పంచాయతీ కార్యదర్శి రాధిక, విద్యార్థులు మొక్కలు కలిసి నాటారు. ఒడ్డుగూడెం గ్రామపంచాయతీలో ప్రధాన రహదారి వెంట పంచాయతీ, ఎస్ఆర్‌ఈజీఎస్ సిబ్బంది మొక్కలు నాటారు.


పాఠశాలలో మొక్క నాటుతున్న సిబ్బంది, విద్యార్థులు

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తేపల మల్లేష్, ఎస్ఆర్‌ఈజీఎస్ టీఏ వన్నం మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లకు విద్యుత్ మీటర్లు


మీటర్ అమరుస్తున్న సిబ్బంది

జూలూరుపాడు: మండలంలోని పాపకొల్లు పంచాయతీ భీమ్లాతండాలోని డబుల్ బెడ్ రూం ఇళ్లకు విద్యుత్ అధికారులు సోమవారం మీటర్లు అమర్చారు. తండాలోని 51 ఇళ్లకు విద్యుత్ సరఫరా లేక లబ్ధిదారులు ఇబ్బంది పడుతుండగా కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బానోత్ నవీన్ విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మీటర్లు మంజూరీ చేయించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ... మీటర్లు పెట్టించడంతో ఏడేళ్లుగా లబ్ధిదారులు పడుతున్న తీరాయన్నారు. భూక్యా అమ్మ, మోహన్, భూక్యా రవి, వంశీ, తిరుపతిరావు, ధరావత్ శాంతి, కేలోత్ శశికుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమాల్లో కీలకపాత్ర


మాట్లాడుతున్న సీతారామయ్య

టేకులపల్లి: ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్.విశ్వనాథం మృతి బాధాకరమని, ఆయన కార్మిక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే.సీతారామయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో జరిగిన విశ్వనాథం సంస్మరణ సభలో నివాళులర్పించి మాట్లాడారు. కొత్తగూడెంలో మంగళవారం నిర్వహిస్తున్న సంతాప సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బోడ మంచా, గుగుతోతు నాగేశ్వరరావు, శంకర్, వసంత రావు, వెంకన్న, రమేష్, రవి, రామస్వామి పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

జూలూరుపాడు: కాంగ్రెస్ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. రైతుభరోసా పథకాన్ని అమలు చేయాలని, ఖరీఫ్, రబీ కలిపి రూ 15,000లు ఆర్థిక సాయం చేయాలన్నారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ 12,000లు ఇవ్వాలన్నారు. అనంతరం తహసీల్దార్ స్వాతి బిందుకు వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్, నున్నా రమేష్, ప్రసాద్, భూక్యా రమేష్, పుల్లారావు, నిమ్మటూరి రామారావు, సిరిపురపు గోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు


మంత్రి కోమటిరెడ్డితో కూనంనేని

సింగరేణి(కొత్తగూడెం): నియోజక అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను కృషి చేస్తున్నానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ మేరకు నియోజక వర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎమ్మెల్యే కూనంనేని ఆదివారం రాత్రి హైద్రాబాద్‌లోని మంత్రి చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. పాల్వంచ, కొత్తగూడెం రింగ్ రోడ్డుకు రూ.450 కోట్లు మంజూరయ్యాయని, వాటితో పాటు పలు రోడ్లకు నిధులు త్వరితగతిన విడుదల చేయాలని కోరారన్నారు. నాయకులగూడెం నుంచి సుజాతనగర్ బ్రిడ్జి వరకు పాత కొత్తగూడెం- విద్యానగర్ బైపాస్ రోడ్లను కలుపుతూ కేంద్ర ప్రభుత్వ సేతుబంధం పథకంలో భాగంగా కేంద్ర నిధులు రూ.148 కోట్లతో రామవరం బ్రిడ్జి వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి సుముఖత చూపారని, త్వరలో ఈ నిధులు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారన్నారు.

స్వరాజ్‌రావుకు నివాళి..

జూలూరుపాడు: జూలూరుపాడుకు చెందిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతా స్వరాజ్‌రావు ఇటీవల మృతిచెందగా సోమవారం నిర్వహించిన ఆయన దశదినకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆయన చిత్రపటానికి సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్‌పాషా, రేసు ఎల్లయ్య, భూక్యా శ్రీనివాస్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎస్కే నాగుల్‌మీరా, యల్లంకి మధు, గార్లపాటి వీరభద్రం , ఎస్కే చాంద్‌పాషా, తూము కోటయ్య, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, బెజవాడ సీతయ్య, వల్లమల సామేలు, తదితరులు ఉన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండలాధ్యక్షుడు మాళోత్ మంగీలాల్ నాయక్, ఎంపీటీసీ మధుసూదన్‌రావు, రంగారావు, పుల్లయ్య, చిన్న నాగేశ్వరరావు, సత్యనారాయణ, సాయిల కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, కిషన్, నాగేశ్వరరావు ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- డీఎస్పీ సతీష్ కుమార్


మాట్లాడుతున్న డీఎస్పీ సతీష్ కుమార్

పాల్వంచ: ప్రభుత్వం అనుసరించే చట్టాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూనగర్‌లోని తెలంగాణా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ బాలికల కళాశాలలో కొత్తచట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలను వివరించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ లింక్‌లకు, గుర్తు తెలియని ఫోన్ నంబర్లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే లక్ష్యాలు ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై బి.రాము, అదనపు ఎస్సై స్వప్న, ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు


ఇల్లెందు: విధులు బహిష్కరించిన న్యాయవాదులు


కొత్తగూడెంటౌన్: ఎస్పీ రోహిత్‌రాజుకు ఫిర్యాదు చేస్తున్న న్యాయవాదులు

ఇల్లెందు: భద్రాచలంలో న్యాయవాది కృష్ణప్రసాద్ మీద కేసు నమోదు చేయడాన్ని నిరశిస్తూ ఇల్లెందులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, కిర్తీ కార్తీక్, సీహెచ్ నవీన్‌కుమార్, న్యాయవాదులు చెన్నకేశవరావు, ఎన్. మల్లిఖార్జునరావు, సుడిగాలి వెంకటనర్సయ్య, నాగేశ్వరరావు, పప్పుల గోపీనాథ్, సత్యనారాయణ, తుటారీ మహేశ్వరరావు, జయప్రకాష్, యాకయ్య, ఐలయ్య, ఊర్మిళ, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కొత్తగూడెంటౌన్: న్యాయవాది కృష్ణప్రసాద్ విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించడం మానవ హక్కుల ఉల్లంఘనే అని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. అనంతరం కొత్తగూడెం కోర్టులోని లైబ్రరీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ. పోలీసులు దురుసుగా ప్రవర్తించి భౌతికంగా దాడి చేసి, సంకెళ్లు వేసి తీసుకువెళ్లడం దారుణమన్నారు. బార్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరావు, జనరల్ సెక్రటరీ ఎంఎస్ఆర్ రవిచంద్ర, ఎండి.సాధిక్‌పాషా, ఎస్.ప్రవీణ్‌కుమార్, దూదిపాల రవికుమార్, న్యాయవాదులు వి.సుధాకర్‌రావు, జీవీకె మనోహర్, ఎస్. విజయభాస్కర్‌రెడ్డి, మెండురాజమల్లు, పుల్లయ్య, వై.భాబురావు,వైవీ రావు, బి.చిరంజీవిరావు, వేల్పుల సుధాకర్, మారపాక రమేష్, విఠల్, సంకు బాపన అనుదీప్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐకు సొంత భవనం నిర్మించాలి


సూపర్‌బజార్(కొత్తగూడెం): వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘం నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): సారపాక పంచాయతీలో ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీకి ప్రభుత్వ స్థలంలో స్వంత భవనం నిర్మించి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని భద్రాచలం ఐటీసీ పేపర్‌బోర్డ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) అధ్యక్షుడు ఉర్లుగొండ వీరన్న, ప్రధానకార్యదర్శి పాటి సోమిరెడ్డి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరిశ్రమలో సుమారు 5,173 మంది కాంట్రాక్ట్ కార్మికులు వత్సరానికి రూ.5 కోట్లు కంట్రీబ్యూషన్ చెల్లిస్తున్నామన్నారు. సారపాక ఈఎస్ఐకి సొంత భవనం లేదని, కిరాయి భవనంలో ఉండి నామమాత్రంగా సేవలు అందిస్తూ అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందుబాటులోకి తేవాలన్నారు.

స్థానికేతరులను తొలగించాలి

జూలూరుపాడు: మిషన్ భగీరథ పైప్‌లైన్ ఆపరేటర్లుగా కొనసాగుతున్న స్థానికేతరులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కోరుతూ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం అందజేసినట్లు బీఎస్పీ మండలాధ్యక్షుడు తంబర్ల నరసింహారావు స్థానిక విలేకరులకు తెలిపారు.

సకలజనుల సమ్మెకు సిద్ధంగా ఉండాలి


ఇల్లెందు: మాట్లాడుతున్న మిర్యాల రంగయ్య


సింగరేణి(కొత్తగూడెం): సంఘీభావం తెలుపుతున్న మహిళా సమాఖ్య నాయకులు

ఇల్లెందు: సింగరేణి సంస్థ ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకునేందుకు కార్మికులు ప్రజలందరితో కలిసి సకల జనుల సమ్మెకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ అదనపు కార్యదర్శి మిర్యాల రంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లెందు జీఎం కార్యాలయం ఎదుట మూడో రోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దీక్షలను ఆయన సందర్శించి మాటాడారు. నాయకులు దాసరి రాజారాం, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, న్యాయవాది సత్యనారాయణ, అజ్మీరా కిషోర్, వీరన్న, దాట్ల శ్రీకాంత్, వేణు, విజయ్, బాలాజీ, నాయకులు అబ్దుల్ నబీ, ఇఫ్టూ నేత యాకుబ్‌షావలీ, కృష్ణ ఉన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బొగ్గు బ్లాకుల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట చేపట్టిన నిరాహార దీక్షలకు సీపీఐ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మహిళా సమాఖ్య నాయకురాలు కరీష రత్నకుమారి సంఘీభావం తెలిపారు. దార్లలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, పాలమూరి ధనలక్ష్మీ, మద్దెల విజయలక్ష్మీ, షాహీన్, షమీమ్, రేణిగుంట్ల లక్ష్మీ, శాంతి, నాగమని, గుంటి సునీత, బుజ్జమ్మ, పుష్ప, లావణ్య, సుజాత, రమ్య, వాణి, శ్రీనివాస్, జీఎం ఆఫీస్ క్లర్క్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.